# నేటి నుండి మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం

-బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లకు 5 రకాల బస్సులో ఉచిత ప్రయాణం

-రోజుకు 3 లక్షల చొప్పున ఏడాదికి ఉరవకొండ డిపోపై రూ.10.95 కోట్ల భారం

-అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, ఇంటర్ స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సులు వర్తించని ఉచితం




ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నేటి నుండి మరొక సూపర్-6 హామీను అమలు చేయనుంది. మహిళలకు స్త్రీ శక్తి పథకం పేరుతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నేటి నుండి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనుంది. ఉరవకొండ ఆర్టీసీ డిపోలో మొత్తం 60 బస్సులు ఉండగా అందులో 44 బస్సుల్లో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జండర్లు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు. అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, ఇంటర్ స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత పథకం వర్తించదని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఉరవకొండ డిపో నుండి బస్సులు ప్రతిరోజూ 23వేల కిలో మీటర్లు తిరిగి సగటున దాదాపు 7వేల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. ప్రతిరోజూ ఆర్టీసీకు దాదాపు 9 లక్షల రూపాయలు ఆదాయం ఉండగా ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వస్తే అందులో శాతం అంటే దాదాపు 3లక్షల రూపాయలు భారం డిపోపై పడనుంది. ఈ లెక్కన నెలకు 90 లక్షల రూపాయలు, ఏడాదికి 10.95 కోట్ల రూపాయలు భారం సంస్థపై పడుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జండర్లు సరైన గుర్తింపు కార్డులు చూపించి నిర్దేశించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

# ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయంవద్ద సినిమా షూటింగ్ సందడి

-పలు సన్నివేశాలను చిత్రీకరించిన చిత్రం యూనిట్



తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో సినిమా షూటింగ్ సందడి

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త

ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో గురువారం సినిమా షూటింగ్ సందడి కొనసాగింది. శృతి ప్రొడక్షన్స్ పతాకంపై పుష్ప సినిమా ద్వారా పాపులర్ అయిన కేశవ హీరోగా ఉరవకొండ ప్రాంతానికి



తహశీల్దార్ కార్యాలయ పాత భవనాలవద్ద పలు సన్నివేషాలను చిత్రీకరిస్తున్న దృశ్యం

చెందిన ఒక వ్యక్తి నిజ జీవితంలో జరిగిన ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందించబడుతోందని చిత్రం యూనిట్ సభ్యులు తెలిపారు. ఉరవకొండ ప్రాంతంలో గత పక్షం రోజులుగా షూటింగ్ కొనసాగుతుండగా గురువారం తహశీల్దార్ కార్యాలయ పాత భవనాలను (ప్రస్తుతం వీఆర్‌వోల కార్యాలయం) జిల్లా కలెక్టరేట్‌గా మార్చి కలెక్టర్, ప్రజలపై పలు సన్నివేషాలను చిత్రీకరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు షూటింగ్‌ను ఎంతో ఆసక్తిగా చూడటం కనిపించింది.

# ఆకుతోటపల్లి లో మీ సమస్య మా బాధ్యత



ప్రజల నుంచి అర్జీ లు స్వీకరిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, అగస్ట్ 14 ప్రభాతవార్త

అనంతపురంరూరల్,మండలం ఆకుతోటపల్లి పంచాయతీ పరిధిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత ఆదేశాలమేరకు మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులు గురువారం గ్రేడ్ 1పంచాయతి కార్యదర్శి అశోక్ బాబుతో కలసి నిర్వహించి ప్రజలనువారిసమస్యలను అడిగితెలుసుకుని నమోదు చేసుకుని ప్రజల నుంచి అర్జీల ఎస్వీకరించారు. ఈసందర్భంగానాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలనుతెలుసుకుని నమోదు చేసుకొని పరిష్కరించడం కోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,పింఛన్లు,ఇళ్లస్థలాలు అర్హులందరికీ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై నాయకు లకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమములో మండల కన్వీనర్, జింకా సూర్యనారాయణ క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి మోహన్ మరియు గ్రామ కమిటీ అధ్యక్షుడు పూలనారాయణస్వామి, అలివేలమ్మ,డిసి బాబు ,పూలనాగరాజు, వెంకటరాముడు,చంద్రశేఖర్,సూర్యప్రకాష్,చలపతి,నిర్మల,కుమ్మర రామక్రిష్ణ, పంచాయతీకార్యదర్శి అశోక్‌బాబు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన మద్దిరెడ్డి శివారెడ్డి

అనంతపురం రూరల్, అగస్ట్ 14 ప్రభాతవార్త



సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన మద్ది రెడ్డి శివారెడ్డి.

వైఎస్ఆర్ సీపీ పార్టీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని చియ్యేడు మాజీ పీ ఏ సి అధ్యక్షుడు మద్ది రెడ్డి శివారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జిల్లాలో వైఎస్ఆర్సిపి నాయకుల పైన జరుగుతున్న దాడులు, వైఎస్ఆర్సిపి నాయ కులు కార్యకర్తలను ఇబ్బందుల కు గురి చేస్తున్న విషయాన్ని ఆయన వివరించడం జరిగిం దని ఆయన తెలియజేశారు.

# భారీ వర్షానికి నష్టపోయిన చేనేతలను ఆదుకోండి...!

**జిల్లా కలెక్టర్ కు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి**

ధర్మవరం రూరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త



నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న తెదేపా నాయకులు

పట్టణంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్ట పోయిన చేనేతల ను ఆదుకోవాలని అలాగే నియోజ కవర్గ సమస్యల మీద సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ కు ధర్మవ రం తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో నియోజవర్గ లో పలు సమస్యలను విన్నవించారు. పట్టణంలో గత 7 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ధర్మవరంలోని పలు కాలనీలలోకి నీరు చేరిందన్నారు. ముఖ్యంగా చేనేత కుటుంబాల ఇళ్లలోకి నీరు వచ్చి..మగ్గాల్లోకి వర్షపునీరు చేరిచీరలతయారీకి వాడే వార్పు, సప్పూరి, జరీ పూర్తిగా దెబ్బతిందన్నారు. ఇందులో ఏఒక్కటికూడా ఉపయోగించు కోలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఇందిరమ్మ కాలనీ, సత్యసాయి నగర్ లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చీర తయారీకి వినియోగించే ముడిసరుకుల తోపాటు నిత్యావసర సరుకులుకూడా పూర్తిగా నీటమునిగి.. కనీసం వండు కోవడానికికూడా ఇబ్బందిపడుతున్నారని కలెక్టర్‌చేతన్ దృష్టికి శ్రీరామ్‌తెలియ జేశారు. చేనేత కుటుంబాలు దీనస్థితి పరిస్థితి గుర్తించి... ప్రభుత్వం నుంచి వర్షాకాల భృతితో పాటు నిత్యావసర సరుకులు అందించాలని విజ్ఞప్తి చేశారు. చేనేతలు నష్టపోయిన ఫోటోలు కూడా కలెక్టర్ కు అందజేశారు. మరోవైపు ముదిగుబ్బ, తలుపుల మండలాల పరిధిలోని మద్దిలేరు వంతె నఐదేళ్ల క్రితం పూర్తిగా దెబ్బతిన్నప్పటికి శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టలేదన్నారు. ఈ వంతెనపై ప్రతి నిత్యం వేలాది మంది భయభయంగా ప్రయాణిస్తున్నారన్నారు. నల్లమాడ నుంచి పులివెందుల, తలుపుల వైపు, అలాగే కదిరి నుంచి మల్లేపల్లి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఈ మార్గంలోనే నడుస్తున్నాయని వివరించారు. లో లెవెల్ వంతెన కావడంతో వర్షాకాలంలో మద్దిలేరు వాగు ప్రవహిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయన్నారు. వర్షం కారణంగా ముదిగుబ్బ తలుపుల మండలాల 25 గ్రామాల ప్రజలు మరో 10 కిలోమీటర్లు చుట్టేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. 2021లో నివార్ తుఫాన్ సమయంలో అధిక వర్షాలతో వంతెన పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. ఇప్పటివరకు తాత్కాలికంగా మట్టి, రాళ్లు, సిమెంట్ పైపులతో మరమ్మతులుచేసినా, ప్రతిసారి వరదలతో మళ్లీమళ్లీ దెబ్బతిం టూనే ఉందని కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మద్దిలేరు వాగు మళ్లీ ప్రవహిస్తే వంతెన కొట్టుకుపోయే ప్రమాదం ఉందని.. అందుకే ఆ వంతెనను తాత్కాలికంగా మట్టి, రాళ్ల తో మరమత్తులు చేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత శాశ్వత పరిష్కారానికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ చేతన్ సంబంధిత అధికారులకు సమస్యలను తెలియపరచి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పరచే సుధాకర్, చేనేత నాయకులు సంద రాఘవ, మహేష్ చౌదరి, కొత్తపేట ఆది, పురుషోత్తం గౌడ్, జింకా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ట్ బుకింగ్ లో డ్రిప్ స్పింక్లర్ల వివరాలు నమోదు చేయండి

అమరాపురం ఆగష్టు 14 ప్రబాతవార్త



పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని రైతు సేవా కేంద్రం ఇన్చార్జిలు విధిగా ఈక్రాప్ బుకింగ్ నందు డ్రిప్, స్ప్రింక్లర్స్ ఇరిగేషన్ కలిగిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని డివిజనల్ ఎమ్ఐ ఏఓ జి ఎన్. నరసింహప్ప తెలిపారు. అదేవిధంగా రైతు సేవ కేంద్రాల్లో పనిచేస్తున్న వి.ఏ.ఏ.లు వి. హెచ్. ఏ లు. వి. ఎస్. ఏ. లు, యం.పీ.ఈ.ఓ.లు ప్రతి ఒక్కరు విధిగా ఈక్రాప్ బుకింగ్ నందు క్షేత్రస్థాయిలో పాల్గొని ఏ రైతు అయితే డ్రిప్ ఇరిగేషన్ , స్ప్రింక్లర్ ఇరిగేషన్ సద్వినియోగం చేసుకొని, ఏ రకం పంటలు సాగు చేస్తున్నారు అని వివరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ ఆదేశాల ప్రకారం( డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, సిరికల్చర్, మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆఫ్ ఏ.పీ.ఎం.ఐ.పి.గుంటూరు వారి ఆదేశాల ప్రకారం తప్పనిసరిగా పొందుపర చాలని ఆదేశాలున్నట్లుఆయనతెలిపారు.ఈ విషయమై గత సంవత్సరం కూడా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.పీ. యం.ఐ. పి సత్య సాయి జిల్లా పిడి బి సుదర్శన్ ఆదేశాలు జారీ చేసినట్లు డివిజనల్ యం.ఐ. ఏ. ఓ. జిఎన్ నరసింహప్పతెలిపారు. ఈ నియమ నిబంధనల ప్రకారం అందరూ పనిచేయాలని, ఈ విషయాన్ని విస్మరిస్తే వారికి తప్పకుండా మెమోలు ఇవ్వబడతాయని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ దేశ సమగ్రత కోసం పాటుపడాలి

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి

తాడిమర్రి ఆగష్టు 14 (ప్రభాతవార్త)



తిరంగా యాత్ర నిర్వహిస్తున్న అధికారులు

దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన నవం రయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశ సమగ్రత కోసం నిరంతరం పాటుపడాలని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించి దేశభక్తిని చాటుకోవాలని మండల అధికారులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో అన్ని శాఖల అధికారుల ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు.వందేమాతరం జై భోలో భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు దేశభక్తి గురించి వివరించారు. అనంతరం బస్టాండ్ సర్కిల్లో మానవ హారం ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న దేశ నాయకుల గురించి వారు దేశానికి చేసిన సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రంగారావు, మరియు తహసీల్దార్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైన సందర్భంగా స్వాతంత్రం పోరాటములో భాగ స్వాములైన వీరుల్ని వారి త్యాగాల్ని గుర్తు చేసుకుంటూ ర్యాలీలు త్రివర్ణ పతాక ఆవిష్కరణలో చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ మోహన్, ఎంపిడిఓ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేంద్ర బాబు,ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి మరియు అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# క్లస్టర్ 004 లో ముగిసిన మీ సమస్య మా బాధ్యత



మీ సమస్య మా బాధ్యతలో వినతులు స్వీకరిస్తున్న టిడిపి నాయకులు

బత్తలపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త

గత 15 రోజులుగా తెలుగుదేశం పార్టీ ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీసమస్య మాబాధ్యత కార్యక్రమ ము క్లస్టర్ 004లో ముగిసింది. గురువారంబత్తలపల్లి హెడ్ క్వార్టర్ లోని సచివాలయం 2 పరిధిలో కార్యక్రమము నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా టిడిపి నాయ కులు మాట్లాడుతూ గత పక్షంరోజులుగా క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాలలో నాయకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. ప్రజలు ఓపికగా వచ్చి తమ సమస్యలు తెలపడం పరిటాల శ్రీరామ్ అంతే ఓపికగా ప్రజలకు సమాధానాలు చెప్పడం హర్షనీయమన్నారు. క్లస్టర్ 004 పరిధిలో దాదాపు 1500 వందల సమస్యల పైన వినతులను ప్రజలు అందజేశారన్నారు. అందులో అత్యధికంగా బత్తలపల్లి హెడ్ క్వార్టర్ నుండి దాదాపు 500 సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఆఖరి రోజున ప్రజలు పాల్గొని సమస్యలు తెలియజేశారు. ఈకార్యక్రమములో కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూటి సత్యనారాయణ, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, సుబ్బారాయుడు, యూనిట్ ఇంచార్జ్ బత్తల మనోజ్, జక్కంపూటి నాగభూషణ, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ శ్రీరాములు, ఎల్ ఎస్ సుభహాన్, గుండు సాబ్, టైలర్ రఫీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతంగి హరి, ఐటీడీపి హరి, సాకే శ్రీనివాస్, సిరియాల రఫీ, గోగుల భోజ్జప్ప, బోయపాటి అప్పస్వామి, గోగుల రాజు, గోగుల శీన, రాఘవ, మందల రాము, సల్మాన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి : ప్రిన్సిపల్ ఆంజనేయులు



క్రీడాకారులతో ప్రిన్సిపాల్ ఆంజనేయులు

కనేకల్ ఆగస్ట్ 14 ప్రభాతవార్త

కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థుల యొక్క క్రీడా సామర్థ్యాన్ని మరియు బుద్ధి కుశలతను పెంపొందించే ఉద్దేశంతో కళాశాల విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను కళాశాల ప్రాంగణం నందు నిర్వహించారు. పోటీలో విజేతులైన వారికి ఆగస్టు 15న బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా కేవలం విద్యాభ్యాసమే కాకుండా క్రీడా సంబంధిత వాటిలో కూడా నైపుణ్యం కలిగి ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో మానసిక క్రీడ కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పులివెందుల, ఒంటిమిట్ట గెలుపు పై తెలుగు తమ్ముళ్ల సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు.

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త :

కడప జిల్లాలోని పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించడం పట్ల తెలుగు తమ్ముళ్ల సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ కంచుకోట ను టిడిపి అభ్యర్థులు గద్దలు కొట్టారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం వల్ల ఆ రెండు ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఓటు వేయని అక్కడి ఓటర్లకు నేడు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందన్నారు. ప్రజలు ఛీ కొట్టిన వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఓడిపోతామని తెలిసి వైసీపీ నాయకులు అనేక కుట్రలు పండిన చివరకు ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రత్నప చౌదరి ,మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, జిల్లా కార్యదర్శి సమకోటి ఆదినారాయణ, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు రామాంజనేయులు, సునీత, భీమినేని కిష్టప్ప, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వక్కలిగ,ఉప్పర కార్పోరేషన్ ఛైర్మన్ లకు సన్మానం

గుడిబండ ఆగష్టు 14 ప్రభాతవార్త



కార్పోరేషన్ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ జక్కేపల్లి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉప్పర కార్పోరేషన్ ఛైర్మన్ రంగే పల్లి వెంకటరమ ణలను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జీ బాలేపల్లి రాజులు వారివారి నివాసంలో కలిసి వక్కలిగ,ఉప్పర కార్పోరేషన్ చైర్మన్ లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దినేష్,శంకర్ గౌడ్, డీలర్ సిద్ధప్ప,మలేగౌడ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైలులో ప్రయాణికురాలు మృతి

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త



ప్రయాణికురాలు మృతి చెందిన దృశ్యం

గుత్తి జిఆర్‌పి పరిధిలో కాచిగూడ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న వెంకటలక్ష్మి అనే ప్రయాణికురాలు మృతి చెందింది. హైదరాబాద్‌కు చెందిన ఈమె తన భర్త రామలింగేశ్వరరావుతో కలిసి మైసూరుకు వెళ్తుండగా మార్గమధ్యంలో ఒక్కసారిగా కుప్పకూలి పోయింది. దీంతో ఆమెను తోటి ప్రయాణికులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న ఎంపి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు




శుభకార్యాల్లో పాల్గొన్న ఎంపి పార్థసారధి

అగళి, ఆగస్టు 14 ప్రభాతవార్త



శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

వివిధ శుభ కార్యాల్లో ఎంపి పార్థసారధి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. మండల కేంద్రమైన అగళిలో కో క్లస్టర్ శివన్న గృహ ప్రవేశానికి ఎంపి పార్థసారధితోపాటు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేఏస్వామి పాల్గొన్నారు. అదే విధంగా వివిధ వివాహ వేడుకల్లో సైతం పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. గృహ ప్రవేశ సందర్భంగా మారెమ్మదేవత, సత్యనారాయణ పూజల్లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొని ఆశీర్వాదం పొందారు.మహా మంగళహారతి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి విశ్వనాథ్, నాయకులు జయరామ్, రమేష్, మాజీ ఎంపిపి నరసింహయ్య, రవికుమార్, షౌకతలి, మారుతి, ఆయకట్టు సంఘం అధ్యక్షులు మల్లిక, సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలు ఖైదీ మృతి పై ఈనెల 18న ఆర్డీవో విచారణ

ధర్మవరం రూరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త




మీడియాకి సమాచారం ఇస్తున్న ఆర్డీవో మహేష్

పట్టణంలోని సబ్ జైల్ లో గల శ్రీనివాసులు (50) రిమాండ్ ఖైదీ నెంబర్ 1254 అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో జనవరి 14వ తేదీ మృతి చెందిన పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా జిల్లా అధికారుల ఆదేశానుసారం ఈనెల 18వ తేదీన సోమవారం విచారణ చేయనున్నట్లు ఆర్డీవో మహేష్ తెలిపారు. జైలు ఖైదీ సాధారణంగా మృతి చెందాడా? లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో విచారణ చేపట్టనున్నట్లు ఆర్డీవో తెలిపారు. మరణించిన వ్యక్తి గురించి తెలిసిన సమాచారంను అఫడవిట్ ఆధారంగా గాని ప్రత్యక్షంగా తెలియజేయవలసిందిగా ఆర్డీవో కోరారు.

# శ్రీచంద్రమోళేశ్వరస్వామికి వెండి ఆభరణాలు వితరణ

మడకశిర ఆగష్టు 14 ప్రభాతవార్త:




స్వామి వారికి వెండి ఆభరణాలు ఇస్తున్న టైలర్ ప్రసాద్ దంపతులు

తిలకన్న గారి శ్రీమతి రామలక్ష్మమ్మ మరియు మిలటరీ ప్రసాద్ (టైలర్ ప్రసాద్) దంపతుల కుమారుడు శ్రీమతి మానస బాలాజీ వార్ల వివాహ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ చంద్ర మోళీశ్వర స్వామి వారికి వెండి చంద్రవంక, త్రిపుండ్రము, 2కళ్ళు, ముక్కు, మీసాలు, నోరు స్వామి వారి అలంకరణ కై సమర్పించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ చంద్ర మోళీశ్వర స్వామి అనుగ్రహం ఎల్లవేళలా వుండాలని ఆలయం కమిటీ తరుపున ప్రార్థిస్తున్నామని ఆలయ కమిటీ వారు తెలిపారు.

# గిరిజన నేత...రవీంద్రకు మార్కెట్‌లో "పచ్చ"ని కుర్చీ

**- నాడు సర్పంచు పాలనలో సక్సెస్‌తో.. నేడు గోరంట్ల మార్కెట్ యార్డు పాలనకు ఛాన్స్ - మంత్రి సవితమ్మ, మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్‌తో పాటు పార్టీ క్యాడర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రవీంద్ర**

గోరంట్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త



రవీంద్రనాయక్

బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా వుంటుందని వారి ఎదుగుదలకు తోడుగా వుంటుందని జెండా మోసిన ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకునికి ఆ జెండా నీడే శ్రీరామరక్షగా వుంటుంది అనే నినాదానికి సాక్షిగా మారుమూల ప్రాంత పార్టీ కేడర్‌కు సైతం గౌరవప్రదమైన పదవులు అప్పజెప్పుతోందని ఇందుకు నిదర్శనమే గోరంట్ల మండలంలోని మారుమూల గుంటిపల్లి గిరిజన తాండాకు చెందిన మాజీ సర్పంచు రవీంద్రనాయక్ మంత్రి సవితమ్మ ఆశీస్సులతో గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా బుధవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో బంజారా గిరిజన తాండావాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**ఉమ్మడి వానవోలు పంచాయతీ సర్పంచుగా :** నూతన డైరెక్టర్‌గా ఎంపికైన రవీంద్రనాయక్ గతంలో ఉమ్మడి వానవోలు పంచాయతీ సర్పంచుగా పనిచేసి అన్ని వర్గాల మన్ననలు పొందారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ తాండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఇటు సొంత సామాజిక వర్గంతో పాటు అటు ప్రజల మన్ననలు పొందాడు.

**ఉమ్మడి అనంతపురంజిల్లా ఎస్‌టిసెల్ అధ్యక్షునిగా :** ఉమ్మడి అనంతపురంజిల్లా ఎస్‌టిసెల్ అధ్యక్షునిగా పనిచేసి తన సొంత సామాజిక అభివృద్ధిలో సైతం పాలుపంచుకున్నాడు. ఆయన పార్టీకి నిరంతరం చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం, మంత్రి సవితమ్మ మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మండల సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్‌తోపాటు ముఖ్య క్యాడర్ తనకు ఈ పదవి ఇవ్వడం సంతోషంగా వుందని రాబోవు రోజుల్లో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని రవీంద్రనాయక్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# గాయపడిన మహిళ మృతి

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త



మహిళ మృతి చెందిన దృశ్యం

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రంగమ్మ (60) గురువారం మృతి చెందింది. కర్ణాటకకు చెందిన ఆమెను గతవారం రజాపురం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

